www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక






# జీఎన్ఆర్ ఆధిత్య స్కూల్‌లో ఘనంగా యాన్యువల్ డే..



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మార్చి 11:

అచ్చంపేట పట్టణంలోని జీఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారి చైర్మన్ ఎడమ హాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్యువల్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.. అచ్చంపేట పట్టణం నల్లమల్ల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తున్న జీఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌లకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలను మరియు కల్చరల్ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మనోస్ఫూర్తిని మరియు మనోధైర్యాన్ని కలుగుతుందని ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ముఖ్య సూచనలు చేస్తూ పిల్లలకు ముఖ్యంగా మనము ఆడే మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచడం ద్వారా వారు ఆరోగ్యాలకు ఎలాంటి హానికలు కాదని మరియు వారికో ముందు చూపు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు గెలుపోటములతో సంబంధాలు ఉండాలంటే ప్రతి ఒక్క విద్యార్థులు మరియు పిల్లలు ఏదో ఒక ఆటల్లో పాలుపంచుకోవాలని తెలియజేశారు అప్పుడే విద్యార్థులు ఎలాంటి మిగతా 2లో..




# మహిళల పాత్ర రాజకీయాల్లో కీలకమైంది..

● నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల, (నేటి ఫోకస్‌ప్రతినిధి సైదులు)-మార్చి 22:

మండలంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాల మహిళ అధ్యక్షులతో సమీక్ష సమావేశంలో మహిళల పాత్ర రాజకీయాలలో కీలకమైనదని నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అన్నారు. శనివారం దేవరుప్పుల మండలంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం అవసరమని, ప్రతి మహిళా అధ్యక్షురాలు తమ గ్రామంలో పార్టీ కార్యక్రమాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఉన్నారు. పార్టీ కార్యాచరణలో మహిళల భాగస్వామ్యం. మహిళలూ నాయకత్వ పదవులు పొందాలని, పాసివ్‌గా కాకుండా యాక్టివ్‌గా పార్టీలో భాగం కావాలని ఆమె ఆకాంక్షించారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా అధ్యక్షులు పక్కాగా సమాచారం కలిగి ఉండాలని, సమస్యలను మిగతా 2లో..



# రైతులకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీయించాలి

2లో..




నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం 23, మార్చి 2025








# జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్‌లో ఘనంగా యాన్యువల్ డే

(మొదటిపేజీ తరువాయి..)

అవరోధాలకు గురి కాకుండా ఉంటారని తెలియజేశారు ఆటపాటల్లో పాల్గొని పాల్గొనిని విద్యార్థులు మరియు పిల్లలు ఏ రంగంలోనైనా ముందుకు సాగడం చాలా కష్టమని ఎవరో ఒకరు మాత్రమే ముందుకెళ్తారని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులు ముందుకెళ్లాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారము చాలా గొప్పదని విద్యార్థులు ఏ రంగా నేర్చుకున్న తల్లిదండ్రులు ప్రోత్సహించడంతోనే వారు ఎంచుకున్న రంగంలో రాణించగలరని తెలియజేశారు మరియు జిఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నుంచి ఐదు నుంచి పదిమంది విద్యార్థులు నవోదయాల్లోనూ మరియు ఇతర పోటీ పరీక్షల్లో సెట్లు సాధించే మంచి గుర్తింపును తేవడం జరుగుతుందని తెలియజేశారు. జిఎన్ఆర్ ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ ఎడమ హాలరాజు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ టెక్నాలజీ వినియోగంలో ఉందో అదే టెక్నాలజీ మన విద్యార్థులకు అందే విధంగా నా వంతు నేను కృషి చేస్తానని తెలియజేశారు వచ్చే ఏడాది జేఎన్ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో రోబోటిక్ టెక్నాలజీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యానందిస్తామని తెలియజేశారు. అదేవిధంగా మా పాఠశాలలో విద్యతోపాటు ఆటలో పాటలు మరియు కళా రంగానికి చెందిన అన్ని రకాల అవగాహన కల్పిస్తామని అదేవిధంగా ప్రతి విద్యార్థికి వారి జీవితముపై ఏ సాయికిలో ముందుకెళ్లలో అది కూడా అవగాహన కార్యక్రమాన్ని పాలుపంచుకునే విధంగా మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టేస్మా రాష్ట్ర నాయకులు మరియు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శత్రు నాయక్ మల్లికార్జున్ కాశన్న యాదవ్ బిజెపి నాయకుడు నాగరాజు బిఆర్ఎస్ నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల పాత్ర రాజకీయాలలో కీలకమైనది

(మొదటిపేజీ తరువాయి..)

ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వహించాలని చెప్పారు. ప్రతి బూత్‌లో పార్టీ బలపడేలా కార్యాచరణ రూపొందించాలని, మహిళల ద్వారా ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంపొందించాలని. పార్టీ తరఫున చేసే సేవా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచాలని, అది ప్రజలతో సంబంధాలను బలోపేతం చేస్తుందని తెలిపారు. పార్టీ కార్యకలాపాల్లో తనకు వచ్చిన అనుభవాలను షేర్ చేస్తూ, మహిళలు రాజకీయాల్లో ఎదుర్కొనే సవాళ్లు, అవగాహనలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార. మండల మహిళ అధ్యక్షురాలు భోగాల మాలతి రెడ్డి. ఆయా గ్రామాల మహిళ అధ్యక్షురాలు. నాయకురాలు. తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీయించాలి

- ఓఎన్ఎమ్ ద్వారా అభివృద్ధి చేయాలి
- పది సంవత్సరాలు కాలువలను పట్టించుకోలేదు
- పాలకుర్తిలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి
- అసెంబ్లీలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 22:

పాలకుర్తి నియోజకవర్గంలోని రైతుల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు కాలువల్లో పూడిక తీత పనులను చేపట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శనివారం జీరో అవరణలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేవాదుల కాలువలను తవ్వి ఏళ్లు గడుస్తున్నప్పటికీ కాలువల్లో ఉన్న పూడికతీతను తొలగించడంలో 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. కాలువల ద్వారా రైతులకు సక్రమంగా సాగునీరు అందించాలని సంకల్పంతో సొంత ఖర్చులతో కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టామని అసెంబ్లీలో వివరించారు. నియోజకవర్గంలోని మరికొన్ని కాలువల్లో పూడికతీత పనులు అలానే ఉన్నాయని ఓఎన్ఎమ్ ద్వారా అభివృద్ధి చేయాలని సూచించారు. పూడికతీత పనులు చేపట్టకుంటే రైతులకు సకాలంలో సాగునీరు అందదని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. 10 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసి చూపిందని వివరించారు. పదేళ్లుగా కాలువల మరమ్మతు పనులు చేసి ఉంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను చూసి జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు అసూయ పడుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమ అమలును పోర్చుకోవడం లేదని విమర్శించారు.గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం 40% మిస్ చార్జీలు, 200 కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. పదేళ్ల మంచిని మేము ఎత్తుకెళ్ల లేదని, పదేళ్లుగా ప్రజలను విస్మరిస్తేనే ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అధికారంలోకి రావడానికి అవకాశం కల్పించారని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందించడంతో ఒక్కో మహిళ వ్యాపారవేత్తలుగా వ్యాపార రంగా ల్లో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిరు వ్యాపారులను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తుం దని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రజా ప్రభుత్వం పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో ఏదైనా ఒక మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి ప్రయత్నాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోవడంలేదని, విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విమర్శలు మాని అభివృద్ధి సంక్షేమ పథకాలకు బాసటగా నిలవాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఇళ్లపై నుండి 11 కెవి విద్యుత్‌హా తీగలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.



# పెద్దమందడిలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి





**-మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించలేని దుస్థితిలో ఆర్టీసీ అధికారులు**

**-రైతుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం**

**-బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పేద ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే అంబులెన్సు కన్నా వేగంగా వచ్చి ఎంతటి వారినైనా వదిలిపెట్టమని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఆయన నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి మండల కేంద్రంలోని ప్రజల నుండి అన్యూహ స్పందన లభించింది.

ముందుగా మండల కేంద్రంలోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండల కేంద్రంలోని అన్ని వీధుల గుండా పర్యటిస్తూ సమస్య లను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేను అందించిన ఘనత పెద్ద మందడి మండలానికి దక్కిందన్నారు.

ఇటు జిల్లా కేంద్రానికి అటు జాతీయ రహదారికి సమీపంలో మండల కేంద్రం ఉన్నప్పటికి అభివృద్ధి చెందడంలో మాత్రం వెనుకంజలో పడిపోయిందన్నారు.

పేరుకే పాత మండలం అయినా గత ప్రభుత్వంలో నాయకులు కేవలం ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప అభివృద్ధి చేయాలని అలోచించిన పాపాన పోలేదని, చివరికి బస్సు సౌకర్యం కూడా లేకపోవడం చూస్తుంటే అర్థం చేసుకోవచ్చన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పెద్దమందడి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించి, బస్సులను రెగ్యులరుగా నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు రాచాల దృష్టికి తీసుకురాగా...రైతాంగానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నాడని, ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నారని ఆయన రైతులకు వివరించారు.

గత ప్రభుత్వ హయాంలో ఇక్కడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని,, బీసీ యువకుడిని పోలీసులు కొడితే ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్య, ఉపాధి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింపజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి డిపో మేనేజరును కలిసి పెద్దమందడికి బస్సులు లేక ప్రయాణికులు ఎదుర్కొంటున్న అవస్థలపై మాట్లాడారు.

స్పందించిన డిఎం పెద్దమందడి మండల కేంద్రానికి రేపటి నుండి బస్సు సౌకర్యం కల్పిస్తామని, అదేవిదంగా ఆర్టీసీ బస్టాండులలో సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి సాగర్, బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, నాయకులు వివి గౌడ్, గిరిజా సురేందర్, బత్తుల జితేందర్, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, దేవర శివ, రాఘవేందర్ గౌడ్, నాగరాజు యాదవ్,తిరుపతయ్య గౌడ్, పాండురంగ, నరసింహ, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార జిల్లా కార్యదర్శి వి.రజని సూచనల మేరకు రైతులకు రైతు చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఉత్తరయ్య మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు. వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎంఆర్పి ధర కంటే ఎక్కువ అమ్మినా, నకిలీ ఉత్పత్తులను అందించిన కన్స్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవల కొరకు జిల్లా కోర్టు పరిసరాలలో ఉన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలియజేశారు. కార్యక్రమంలో రఘు,ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య రైతులు పాల్గొన్నారు.

# సి,సి,రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

కొడకండ్ల, నేటి ఫోకస్ న్యూస్:



కొడకండ్ల మండల కేంద్రంలో ని, ఆర్టీసీ బస్టాండ్ వెనకాల బి,సి కాలనీలోఈరోజు ,ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే గారి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారాని,అన్నారుఈ కార్యక్రమంలో కొడకండ్ల టౌన్ అధ్యక్షులు, మసురం,రవీందర్, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి మాజీ ఉపసర్పంచ్ ఉప్పల , సోమయ్య, అందే చంద్రయ్య ఏఎంసీ డైరెక్టర్ దేశ గాని నాగరాజు, బత్తుల వెంకన్న పాలకుర్తి నియోజకవర్గ %చీూఖ×% నాయకులు దేశ గాని హరి గోపాల్ గౌడ్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దూలం సతీష్. సీనియర్ నాయకులు దేశ గాని కుమారస్వామి. గుంటుక శ్రీకాంత్. మార్గం రవీందర్. మసురం మనోహర్ రాయపురం ఉప్పలయ్య. కడారి శివరాములు. తిరుమణి బిక్షం, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులుసోషల్ మీడియా కోఆర్డినేటర్కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నీటి బొట్టును వడిచి పట్టుకోవాలి

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 22

ప్రతి నీటి బొట్టును వడిచిపెట్టుకొని వృధా కాకుండా సద్వినియోగం చేసుకోవాలని బాలవికాస ప్రతినిధి జె శైలజ అన్నారు. శనివారం మండలంలోని చిట్యాల గ్రామంలో జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో నీటి దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ బాలవికాస సంస్థ గత 30 సంవత్సరాలుగా అనేక నీటి వనరులను పరిరక్షణ కార్యక్రమాలను చేపడుతూ నీటి ప్రాముఖ్యత పై అన్ని వర్గాల్లో అవగాహన పెంచుతూ నీటి సంరక్షణ ధ్యేయంగా సకల జీవరాసుల మనుగడలో నీటి ప్రాముఖ్యతను మానవాళికి ఎంతో అవసరం అని చాటి చెబుతూ నీటి వనరుల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి పై బాధ్యత ఉందన్నారు. బాలవికాస సంస్థ ప్రతి సంవత్సరం మార్చి 22వ తేదీన గ్రామాలలో పట్టణాలలో అనేక అవగాహన కార్యక్రమాలను చేపడుతూ ప్రజలను భాగస్వాములు చేస్తూ విద్యార్థి దశ నుండే పిల్లల నీటి సంరక్షణ బాధ్యత పెంచుతూ భావిభారత పౌరులుగా నీటి వనరుల సక్రమ నిర్వహణలో విద్యార్థులను చైతన్యవంతులను చేయుటకు పాఠశాలలో వాక్ ఫర్ వాటర్ కార్యక్రమాన్ని ప్రారంభించి. నీటి సంరక్షణ ధ్యేయంగా ర్యాలీలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు జే రమేష్ యాకయ్య మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకొని భావితరాల వారికోసం నీటిని చాలా ఆదా చేయడమే వారికి మన ఇచ్చే కానుకగా గుర్తుపెట్టుకోవాలి. మన ఇంటి ఆవరణంలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని ప్రతి నీటి బొట్టును బంధించాలి. అంతేకాక వర్షపు నీటిని భూమిలోకి ఇంకెలాగా ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాలను పెంచి జల రక్షణ గావించాలి అందుకోసం అందరం చేయి చేయి కలిపి జలసారక్షణకై ముందుకు సాగుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గ్రామ కార్యదర్శి పాఠశాల నిర్వాహకులు బాలవికాస కోఆర్డినేటర్ %వీ% శోభారాణి మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్భ జలాలపై అవగాహన సదస్సు





మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 22

భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి హాజరై మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని, రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భజల సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు, విద్యార్థులచే జిల్లా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించి, వారికి బహుమతులను, అతిధుల ద్వారా అందచేయడం జరిగింది. జిల్లాలో భూగర్భ జలాలను ఉత్తమంగా నిర్వహిస్తున్నటువంటి మరియు భూగర్భజలాల వినియోగ రుసుమును విధిగా చెల్లిస్తున్నటువంటి విద్యా హెర్బ్, కంపెనీకి పరిశ్రమల విభాగంలో మైనింగ్ విభాగం గాయత్రి గ్రైనేట్స్, వ్యవసాయ శాఖ విభాగంలో భూక్య రవికుమార్, హార్టికల్చర్ విభాగం భాస్కర్, సన్మానం చేశారు. మండల రెవెన్యూ అధికారి సునీల్ రెడ్డి, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ వీరబాబు, సహాయ భూగర్భజల అధికారులు శ్రీనివాస్, స్నేహ, చేతన్, సహాయ వ్యవసాయ అధికారి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## కారు బైక్ ఢీ... ఒకరికి తీవ్ర గాయాలు

నేటి ఫోకస్ న్యూస్ మార్చి 22

తొర్రూర్ మండలంలోని మాటేడు గ్రామంలో కారు బైక్ ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం వరంగల్ కు చెందిన పున్నం చందర్ తన ద్విచక్ర వాహనంపై దంతాలపల్లి నుండి తొర్రూరుకు వెళుతున్న క్రమంలో సూర్యాపేట జిల్లా పాతర్లపాడుకు చెందిన కారు డ్రైవర్ ఆలకుంట్ల వెంకటేశ్వర్లు కరీంనగర్ కు కిరాయికి పోయి తిరిగి వస్తున్న క్రమంలో పోలేపల్లి స్టేజి టర్నింగ్ వద్ద బైక్ లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో కారు బైక్ ఢీ కొనడంతో పున్నం చందర్ కాలుకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శాంతి భద్రత పర్యవేక్షణలో సీసీ కెమెరాలు ఏర్పాటు

### ఎస్సై అచ్చ కమలాకర్

ములుగు నేటి ఫోకస్ న్యూస్ మార్చి 22



గోవిందరావుపేట మండలంలో ములుగు జిల్లా క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు డా, రోని ఓనే సి మ స్, ఆధ్వర్యంలో పసరా ఎస్సై అచ్చ కమలాకర్ ఘనంగా స త్క రిం చా రు. శనివారం మండల పట్టణం లోని జియోన్ సిటీ చర్చిలో మండల స్థాయి ఫాదర్లు, క్రిస్టియన్ సోదరులు ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పసర %ూ ×% కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డా, రోని ఓనేసి మస్ మాట్లాడుతూ ఎస్సై కమలాకర్ పసర స్టేషన్ కి వచ్చిన తక్కువ సమయంలోనే మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో నిర్విరామంగా పనిచేస్తూ మండలంలోని ప్రజలను యువతను చెడు మార్గంలో పయనించకుండా ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూ, మంచి మార్గం వైపు వెళ్లేలా సూచనలు ఇస్తూ మండల ప్రజలకు ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి నిర్వచనం మన పసర %ూ ×% కమలాకర్ అని అన్నారు. %ూ ×% కమలాకర్ మాట్లాడుతూ పై అధికారుల ఆదేశానుసారం మండలంలోని అన్ని హిందూ దేవాలయాలు, మసీదులు చర్చిల్లో దొంగతనాలు కట్టడి చేయడానికి, %జ జ% కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, హిందూ దేవాలయాలు, మసీదులు చర్చిలు ప్రశాంతతకు నిలయాలని తెలిపారు, యువత చెడు మార్గంలో కాకుండా సన్మార్గంలో పయనించాలని, మండలంలోని అన్ని చర్చిల్లో %జ జ% కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సమావేశానికి వచ్చిన మండలంలోని, అన్ని చర్చిల ఫాదర్ లకు , తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ దామెల్ల సుధాకర్, పసర సెయింట్ థామస్ చర్చ్ ఫాదర్ శ్రవణ్ . కరిష్మా పెంతె కోస్తు సీనియర్ పాస్టర్, ప్రవీణ్ తైదల. థామస్, జియోన్, సిటీ చర్చ్ సహాయకాపరులు, సురేష్ , గంజి రవికుమార్, ఉపాధ్యాయులు, జాన్ ద మల్ల, కల్లెం సలేమాన్, ఇల్లందుల అరుణ సంసోను, తదితరులు పాల్గొన్నారు.

# గంకత్వ పూడికను తీసి మరమ్మతులు చేపట్టాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన వినతి పత్రం

ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) మార్చి 22

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో %జూవీ% ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్,సదాశివపేట మండలంలో ఉన్న గంగకత్వ పూడికను తీసి మరమ్మత్తులు చేయాలని, రైతులందరికీ ఉపయోగపడే విధంగా ఈ గంకత్వను వినియోగంలోకి తీసుకొని రావాలని సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించి తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట మండలంలో గంకత్వ



చెరువు మండల ప్రజలకు నిరుపయోగంగా తయారైంది అన్నారు. ఈ గంకత్వను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం మరమ్మత్తులు చేపించి రైతులందరికీ అందుబాటులో తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గంకత్వ ఆయకట్టు కింద 11 గ్రామాల ఉన్న చెరువులకు నీరు వెళ్తుంది. ఈ చెరువుల నిండడం వలన ఆ చెరువు కింద ఉన్న ఆయకట్టు మొత్తం పుష్కలంగా పంటలు పండే అవకాశం ఉంది అన్నారు. ఒకప్పుడు ఈ గంకత్వ కాలువనే ఈ మండలంలో ఉన్న రైతులకు ప్రధాన సాగునీరుగా ఉండేది. పాలకులు పట్టించుకోకపోవడం వలన ఈ గంకత్వ నిరుపయోగంగా తయారైంది అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో సదాశివపేట మండలంలో ఉన్న గంకత్వ పూడికకు చెరువుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మండలంలో సాగునీరుకు ఉపయోగపడే గంగత్వ రైతులు చూసి మురిసిపోతున్నారు తప్ప ఆ నీరు పంట పొలాలకు రావడం లేదని బాధపడుతున్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ గంకత్వ అభివృద్ధికి పూడికకు మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించి రైతులందరికీ సాగునీరు అందుబాటులో వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సదాశివపేట సిపిఎం నాయకులు భూషణం ఎండి ఖయ్యూం నర్సింలు రాజు శేఖర్ రాములు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.